

# ప్రజాస్వామ్యబద్ధంగా రేవంత్ రెడ్డి పాలన

- ప్రియమైన సోదర, సోదరీమణులారా
- ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మంత్రి సీతక్క సందేశం

7 లో


# ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజా పాలన

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ
- ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు

6 లో




DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, సెప్టెంబర్ 18, 2025









# జోనల్ కమిషనర్‌నీ జో కొట్టేశారా

## అడ్డగోలు కట్టడాలపై అందుకే స్పందించడం లేదా

## అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అందుకే మౌనమా?

అవినీతి విషయంలో మేమంతా ఒక్కటే అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు కాప్రా సర్కిల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు. అడ్డగోలు నిర్మాణాలపై ప్రశ్నిస్తే ఎవరికి వారే తప్పించుకునే ధోరణినే అవలంబిస్తున్నారు. అక్రమార్కులకు సహకరించడం వారిచ్చే అవినీతి సొమ్మును స్వీకరించడమే పరిపాటిగా పెట్టుకున్న మున్సిపల్ అధికారులు తమ కళ్ళముందే నిబంధనలకు పాతర వేస్తూ బరితెగించి మరీ బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపడుతున్న నిర్మాణదారుల పట్ల చూసీ చూడని ధోరణిని ప్రదర్శిస్తున్నారు. అక్రమాలకు అడ్డాగా మారిన కాప్రా సర్కిల్ పరిధిలో అదే స్థాయిలో అవినీతిపరులైన అధికారులు ఉండడంతో ఇక్కడ అడ్డగోలు దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది

\- డిడి 9 వార్త, హైదరాబాద్

- అవినీతికి కేరాఫ్ గా మున్సిపల్ అధికారులు
- కాసుల వేటలో కాప్రా సర్కిల్ అవినీతి మున్సిపల్ ముఠా
- దొడ్డిదారి వ్యవహారాలపై దాటవేసే ధోరణి
- సీజ్ చేస్తానని పలాయనం చిత్తగించిన ఎసిపి
- సెక్షన్ అధికారి సీజ్ చేయొచ్చు అంటూ వివరణ
- నేను ఇంచార్జ్ నాకు ఆ అధికారం లేదు అంటున్న సెక్షన్ అధికారి
- అక్రమాలకు అండగా అవినీతి బృందం

2 లో

# శభాష్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ

- ప్రాణాపాయ స్థితిలో బాలుడు
- అసాధ్యం అనుకున్న ఆపరేషన్‌ను సుసాధ్యం
- స్క్రూ డ్రైవర్ మింగిన 8 ఏళ్ల బాలుడికి ప్రాణదానం
- మూడు గంటలు శ్రమించి బాబు ప్రాణాలు కాపాడిన భద్రాచలం వైద్యులు

11 లో





# శ్రీనివాస నర్సింగ్ హోమ్

## అక్కడ వైద్యం అరాచకం

- అసాంఘిక శక్తులకు నిలయం
- పవిత్ర పుణ్యక్షేత్రంలో 'అమానవీయం'
- వామ్మో భద్రాచలం
- వైద్యం అంటేనే భయం.. భయం

10 లో

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో వైద్యం మాటున సాగుతున్న అమానుష ఘటనలు సభ్య సమాజాన్ని తలదించుకునే పరిస్థితికి తెస్తున్నాయి. భద్రాద్రిలో పెద్ద మనిషిగా పేరు ఉన్న వైద్యుని ఇలా కాలో అరాచక శక్తులు ఆటలాడుతున్నాయి రోగుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తూ అన్యాయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఆ ప్రముఖుని వైద్యశాల నిత్యం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోతుంది.

డిడి 9వార్త హైదరాబాద్




# శ్రీనివాస నర్సింగ్ హోమ్

## అక్కడ వైద్యం అరాచకం

- అసాంఘిక శక్తులకు నిలయం
- పవిత్ర పుణ్యక్షేత్రంలో 'అమానవీయం'
- వామ్మో భద్రాచలం
- వైద్యం అంటేనే భయం.. భయం

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో వైద్యం మాటున సాగుతున్న అమానుష ఘటనలు సభ్య సమాజాన్ని తలదించుకునే పరిస్థితికి తెస్తున్నాయి. భద్రాద్రిలో పెద్ద మనిషిగా పేరు ఉన్న వైద్యుని ఇలా కాలో అరాచక శక్తులు ఆట లాడుతున్నాయి రోగుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తూ అన్యాయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఆ ప్రముఖుని వైద్యశాల నిత్యం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోతుంది.

**డిడి 9వార్త హైదరాబాద్ :** శ్రీనివాస నర్సింగ్ హోమ్... అక్కడ వైద్యం అంటేనే అరాచకం.. దశాబ్దాలు కాలంగా ప్రముఖ వైద్యశాలగా పేరుగాంచిన ఆ ప్రైవేట్ ఆసుపత్రిలో అదే స్థాయిలో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయి అనేది యదార్థం. అనేక వివాదాలు విమర్శలకు పెట్టింది పేరుగా ఉన్న ఆ వైద్యశాలలో తరచూ అనైతిక సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ వైద్యునికి ఉన్న పలుకుబడి నేపథ్యంలో కొన్ని మరుగున పడిపోతూ ఉంటాయి . మరికొన్ని వెలుగులోకి వచ్చినా సర్దుబాటు దిద్దుబాటు లాంటి సూత్రాల ద్వారా తప్పించుకుంటారు. ఒకటి ఆరా వెలుగులోకి వచ్చి కేసులు దాకా వెళ్ళినా సదరు వైద్యుడు ఆ విషయాన్ని లైట్ గానే తీసుకుంటారు. ఇటీవల ఆ వైద్యశాలలో వైద్య కోసం వచ్చిన రోగిపై మద్యం మత్తులో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ అనుచితంగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది ఈ విషయమై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమస్య బహిర్గతమైంది.

అయితే గతంలో కూడా ఇదే ప్రైవేటు వైద్యశాలలో అనేక అమానవీయ ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ పట్టణంలోని ప్రముఖ వైద్యునిగా చలామణి అవుతున్న వైద్యుని ధనం ముందు అవన్నీ వెలుగు చూడలేదు చత్తీస్గడ్ ఒరిస్సా మహారాష్ట్ర ప్రాంతాల నుండి అనేక మంది రోగులు ఈ వైద్యశాలకు వస్తూ ఉంటారు ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఈ వైద్యశాలలో కొందరు వారిని మోసం చేస్తున్న ఘటనలు జరిగిన పరిస్థితులు ఉన్నాయి శవాలతో బేరాలు వైద్యం కోసం వచ్చిన మహిళల పట్ల అనైతిక ప్రవర్తనలు ఈ వైద్యశాలలో పరిపాటి అనేది ప్రచారంలో ఉంది తాజాగా ల్యాబ్ టెక్నీషియన్ మత్తులో ఒరిస్సా కు చెందిన మహిళపై అసభ్యంగా ప్రవర్తించడం తీవ్రదుమారన్నే లేపింది బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టెక్నీషియన్ పై కేసు నమోదు చేశారు అయితే వెలుగులోకి రాని అనేక సంఘటనలు ఈ వైద్యశాలలో తరచూ జరుగుతూనే ఉంటాయని అయినప్పటికీ డబ్బు పలుకుబడితో వాటిని అక్కడికక్కడే సర్దుమనిగేలా చేయడంలో ప్రముఖ వైద్యుడు ఆరితేరి ఉన్నారని ప్రచారం జరుగుతుంది.. ఏమైనా ప్రైవేటు వైద్యశాలలో వైద్యం కోసం వచ్చే వారి పట్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది తన వైద్యశాలలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రముఖ వైద్యుడు కనీసం స్పందించకుండా ప్రజలకు వివరణ ఇవ్వకుండా మౌనంగా ఉండడం పరోక్షంగా తన వైద్యశాలలో జరిగే అనైతిక కార్యకలాపాలకు ఆయన మద్దతు ఇస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఇప్పటికైనా ఆ వైద్యుడు తన వైద్యశాలలో జరిగిన సంఘటన పట్ల పశ్చాత్తాపాన్ని ప్రకటించి భవిష్యత్తులో ఇలాంటి జరక్కుండా చూసుకుంటానని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# శభాష్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ




- ప్రాణాపాయ స్థితిలో బాలుడు.
- అసాధ్యం అనుకున్న ఆపరేషన్‌ను సుసాధ్యం చేసిన సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ.
- భద్రాచలంలో వైద్యుల సాహసం- స్క్రూ డ్రైవర్ మింగిన 8 ఏళ్ల బాలుడికి ప్రాణదానం.
- మూడు గంటలు శ్రమించి బాబు ప్రాణాలు కాపాడిన భద్రాచలం వైద్యులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో అద్భుతం; బాలుడి కడుపులో నుంచి స్క్రూ డ్రైవర్ తీసిన సూపర్డెంట్ డాక్టర్ రామకృష్ణ




భద్రాచలం సెప్టెంబర్ 17 ( డిడి 9 వార్త ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు ఓ చిన్నారి ప్రాణాలను కాపాడి మానవ త్వానికి నిదర్శనమయ్యారు అల్లూరి సీతారామరాజు జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గౌతమ్ (8) ఆటలో భాగంగా స్క్రూ డ్రైవర్ మింగేయడంతో, తీవ్రమైన కడుపునొప్పితో కుటుంబ సభ్యులు అతన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వెంటనే స్పందించి స్కానింగ్, పరీక్షలు జరిపి పేగులో ఇరుక్కుపోయిన 6 సెంటీమీటర్ల పొడవైన స్క్రూ డ్రైవర్ ను గుర్తించారు. మూడు గంటల పాటు కఠిన శ్రమతో సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ నాయకత్వంలోని వైద్య బృందం అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించింది. ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఈ ఆపరేషన్ చేయడం ప్రత్యేకత.ఈ సాహసోపేత చర్యతో గౌతమ్ ప్రాణాలను కాపాడిన వైద్యులు, సిబ్బందికి చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యానికి, సేవా భావానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.














# జోనల్ కమిషనర్‌నీ జో కొట్టేశారా

## అడ్డగోలు కట్టడాలపై అందుకే స్పందించడం లేదా

## అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అందుకే మౌనమా?

- అవినీతికి కేరాఫ్ గా మున్సిపల్ అధికారులు
- కాసుల వేటలో కాప్రా సర్కిల్ అవినీతి మున్సిపల్ ముఠా
- దొడ్డిదారి వ్యవహారాలపై దాటవేసే ధోరణి
- సీజ్ చేస్తానని పలాయనం చిత్తగించిన ఎసిపి
- సెక్షన్ అధికారి సీజ్ చేయొచ్చు అంటూ వివరణ
- నేను ఇంచార్జ్ నాకు ఆ అధికారం లేదు అంటున్న సెక్షన్ అధికారి
- అక్రమాలకు అండగా అవినీతి బృందం

**అవినీతి విషయంలో మేమంతా ఒక్కటే అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు కాప్రా సర్కిల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు. అడ్డగోలు నిర్మాణాలపై ప్రశ్నిస్తే ఎవరికి వారే తప్పించుకునే ధోరణినే అవలంబిస్తున్నారు. అక్రమార్కులకు సహకరించడం వారిచ్చే అవినీతి సొమ్మును స్వీకరించడమే పరిపాటిగా పెట్టుకున్న మున్సిపల్ అధికారులు తమ కళ్ళముందే నిబంధనలకు పాతర వేస్తూ బరితెగించి మరీ బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపడుతున్న నిర్మాణదారుల పట్ల చూసీ చూడని ధోరణిని ప్రదర్శిస్తున్నారు. అక్రమాలకు అడ్డాగా మారిన కాప్రా సర్కిల్ పరిధిలో అదే స్థాయిలో అవినీతిపరులైన అధికారులు ఉండడంతో ఇక్కడ అడ్డగోలు దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది**

**- డిడి 9 వార్త, హైదరాబాద్**

కాప్రా సర్కిల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు కొందరు ఓ ముఠాగా మారి అక్రమ నిర్మాణదారుల దగ్గర నుండి భారీ ఎత్తున ముడుపులు స్వీకరిస్తూ అడ్డగోలు కట్టడాలకు పరోక్షంగా సహకరిస్తున్నారు. కాప్రా ఏరియాలో అనుమతులకు దూరంగా అంతస్తులపై అంతస్తులను నిర్మించేస్తున్నా అవినీతి అధికారులు మామూళ్లు తిన్న విశ్వాసాన్ని మరవకుండా చోద్యం చూస్తూ ఉన్నారు. కాప్రా సర్కిల్ లోని 4, 6వ వార్డుల్లో కొందరు నిర్మాణదారులు బరితెగించి మరీ బహుళ అంతస్తులను నిర్మించేస్తూ ప్రభుత్వ ఆదాయానికి శఠగోపం పెట్టేస్తున్నారు ఈ అక్రమ నిర్మాణాల వెనక కార్పోరేటర్ల రూపంలో ఉన్న కలెక్షన్ కింగ్స్ ఉండడంతో నిర్మాణదారులు బహిరంగంగానే అక్రమ నిర్మాణాలను చేపట్టేస్తున్నారు. నిర్మాణదారులకు అవినీతి అధికారులకు మధ్య వారదులుగా వ్యవహరిస్తున్న కార్పొరేటర్లు ఒక్కో అక్రమ కట్టడం నుండి లక్షల్లో వసూలు చేస్తూ అడ్డగోలు దందాలకు బహిరంగంగానే సహకరించేస్తున్నారు.. నివాసయోగ్యమైన నిర్మాణాల పేరుతో అనుమతులు తీసుకుంటూ ఇక్కడ అధికారుల సహకారంతో కమర్షియల్ దందా సాగిస్తున్నారు ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తూ కార్పోరేటర్లు అవినీతి అధికారులు నిర్మాణదారులు కుమ్మక్కై ఎవరికి వారే స్వలాభాలను పొందుతున్నారు.

### అవినీతిపరులంతా కుమ్మక్కయ్యారు

కాప్రా సర్కిల్లోని అవినీతిపరులంతా కుమ్మక్కయ్యారు. అడ్డదారిలో వచ్చే సొమ్ములను పంచుకునే విషయంలో టీం వర్క్ చేస్తూ అక్రమాలకు వంత పా డుతున్నారు. కాప్రా ఏరియా వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై

డిడి 9వార్త దినపత్రికలో వచ్చినవరస కథనాలు వచ్చిన నేపథ్యంలో అటు అవినీతి అధికారులు ఇటు వసూళ్ల కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు దూరంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల వ్యవహారాలపై అధికారుల వివరణ కోరిన సందర్భంలో ఒక్కొక్కరు ఒక్కోరకంగా స్పందిస్తున్నారు.

### సీజ్ చేస్తానంటూ సెలవుపై వెళ్లిన ఎసిపి

డి డి 9 వార్త కారణాల నేపథ్యంలో అక్రమ కట్టడాలకు సంబంధించి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని వారం రోజుల్లోగా వాటిని సీజ్ చేస్తామంటూ చెప్పిన ఏసీపీ సెలవు పై వెళ్లడం విశేషం. తాను సెలవు పై వెళ్లినప్పటికీ సెక్షన్ అధికారికి సీజ్ చేసే అధికారం ఉంటుందని ఆయన ఆ పని చూసు కుంటారని ఎసిపి చెప్పారు. ఇదే విషయమై డిడి 9 వార్తప్రతినిధి సెక్షన్ అధికారిని ప్రశ్నిస్తే కాప్రా సర్కిల్లో తాను ఇన్చార్జి బాధ్యతలో ఉన్నానని అక్రమ కట్టదాలకు సంబంధించి తన దగ్గర ఎలాంటి సమాచారం లేదని అయినా తనకు వాటిని సీజ్ చేసే అధికారం లేదని పేర్కొన్నారు. ఒకే శాఖలోని ఇద్దరు అధికారుల మధ్య భిన్నమైన అభిప్రాయాలు నెలకొనడం వారి దాటవేసే ధోరణికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అక్రమ కట్టడాలను సంబంధించి గుర్తించి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని చెబుతున్న ఏసిపి ఎప్పుడు జారీ చేశారు అనే ప్రశ్నకు మాత్రం డొంక తిరుగుడు సమాధానం ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తుంది.

### జోనల్ కమిషనర్ నీ జో కొట్టేశారా

అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాల తతంగంపై జోనల్ కమిషనర్ సైతం మౌనంగా ఉండడం అనేక అనుమానాలకు తావిస్తుంది. కళ్ళముందే అడ్డగోలు నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నా మున్సిపల్ శాఖలోని కొందరు అవినీతిపరులు ఈ అక్రమాలకు సహకరిస్తున్నా జోనల్ అధికారి స్పందించకపోవడం విచారణ చేయకపోవడం పట్ల నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ నిర్మాణాల తతంగాలను అడ్డుకోవాల్సిన అవినీతి అధికారులు నిర్మాణదారం నుండి భారీగా సొమ్మును గుంజుకుని ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్నా జోనల్ కమిషనర్ చూస్తూ మౌనంగా ఉండడం పట్ల ఈ అవినీతి తంతు వెనక ఆయన హస్తం ఏమైనా ఉందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణదాలకు అనుకూలంగానే మున్సిపల్ నిబంధనలను తాకట్టు పెట్టేస్తున్న అవినీతి అధికారులపై ఇప్పటికైనా జోనల్ కమిషనర్ దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టాలని లేదంటే అక్రమ నిర్మాణాల మాటన యదేచ్ఛగా సాగుతున్న కలెక్షన్ల వేట వెనక జోనల్ అధికారి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రజలు అభిప్రాయపడే అవకాశాలు ఉన్నాయి.













# భద్రాచలం ఐటిడిఏ గిరిజన భవన్ లో టిఎల్ఎం మేళా

- **కల్చరల్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు, సన్మానాలు**
- **తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.**

**భద్రాచలం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త):**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎల్ఎం మేళా మరియు విద్యార్థినీ-విద్యార్థులతో నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో తెలుగు భాషా దినోత్సవం, కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వ్యాసరచన, ఒక నిమిషం వ్యాఖ్యానం, ఏకపాత్రాభినయం, కవితలు, ఉపన్యాసాలు, నాటక పోటీలలో దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు మరియు టిఎల్ఎం మేళాలో ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బి. రాహుల్ మాట్లాడుతూ, “క్రీడలలో కానీ పోటీలలో గెలుపు-ఓటములు సహజం. ఓటమి వచ్చినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం కృషి చేయాలి” అని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల కళారూపాల ప్రదర్శనలు, నాటికలు ఆకట్టుకున్నాయని, ఉపాధ్యాయులు రూపొందించిన టిఎల్ఎం కళాఖండాలు బోధనలో వినియోగించాలన్నారు.

**విజేతలకు అందజేసిన బహుమతులు:**

వ్యాసరచన పోటీలలో: ప్రణీత (ఏజిహెచ్ఎస్ భద్రాచలం) - ₹1000, సౌజన్య (ఏజిహెచ్ఎస్ కల్లూరు) - ₹500

ఒక నిమిషం స్పీచ్: మేఘన (గురుకులం కళాశాల భద్రాచలం) - ₹1000, ఇందు (ఏజిహెచ్ఎస్ రామచంద్రునిపేట) - ₹750, సత్యానిక (గురుకులం కళాశాల సుదిమల్ల) - ₹500

నాటిక: వర్షిత బిందు (టిడబ్ల్యుయుపిఎస్ పృధ్విరాజ్ నగర్) - ₹3000, జశ్విత (ఏజిహెచ్ఎస్ రేకుపల్లి) - ₹2000

ఏకపాత్రాభినయం: సుచిత్ర (ఏజిహెచ్ఎస్ రేగుబల్లి) - ₹1500, ఉపేంద్ర (ఏహెచ్ఎస్ మల్కపోచారం) - ₹1000, అశ్విత (ఏజిహెచ్ఎస్ బూర్గంపాడు) - ₹500

ఉపన్యాస పోటీలు: అవంతి (ఏజిహెచ్ఎస్ కే. రేగుబల్లి) - ₹1000, భార్గవి (ఏజిహెచ్ఎస్) - ₹500

టిఎల్ఎం మేళా - తెలుగు: అనసూయ - ₹5000, భారతి - ₹3000, రాములు - ₹2000

గణితం: నాగరాజు, సుధీర్‌కుమార్ - ₹5000, పున్నారావు, రామకృష్ణ - ₹3000, భాస్కర్‌రావు, కృష్ణకుమారి - ₹2000

ఇంగ్లీష్: భారతి - ₹5000, రమేష్ - ₹3000, రఘునందనరావు - ₹2000

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ భాస్కరన్, ఏసీఎంఓ రాములు, రమేష్, ఏటిడివోలు అశోక్‌కుమార్, రాధమ్మ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జేబీఎం చిల్డ్రన్స్ టీమ్ ను ఘనంగా సన్మానం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17, (డిడి 9 వార్త)**

పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కొత్తగా ఎన్నికైన జేబీఎం చిల్డ్రన్స్ టీమ్ ను ఘనంగా సన్మానించారు.

జైపూర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరం తితిలిలో తెలంగాణ బృందం ప్రతిభ కనబరిచిన సందర్భంగా, పీసీసీ అధ్యక్షులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేబీఎం చిల్డ్రన్స్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి ప్రోత్సహించారు.

తదుపరి తెలంగాణలో జరగబోయే జాతీయ శిబిరాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే, జేబీఎం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీ మామిడి రిషికేష్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ ఇన్‌ఛార్జ్ శ్రీ జిట్ట సునీల్ కుమార్ యాదవ్లు కొత్త సంస్థ నిర్మాణం, బృంద బలోపేతం కోసం చేసిన కృషిని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వి. సంతోష్, టి. రాకేష్, సాయి కృష్ణ నర్ల, అంబటి తులసి, ప్రవీణ్ కుమార్, మైత్రి. ఎ, రోహిత్, హర్షిత్, గీత తదితరులు పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**
- **సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.**

**డి డి 9 వార్త ములుగు**

ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనం ను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు. ఈ ఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో పి.డి.ఎస్.యూ జిల్లా మహాసభ

- **సమాజ అభివృద్ధికి దోహదపడేలా విద్యార్థి ఉద్యమాలు నిర్మితం కావాలి – జి. హరిలాల్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (డీడీ9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వ మహాసభ రెండో రోజు ప్రతినిధుల సభ ఘనంగా జరిగింది. సభ ప్రారంభంలో జిల్లా నాయకుడు డి. అరుణ్ పి.డి.ఎస్.యూ జెండాను ఎగురవేశారు.

తదనంతరం జరిగిన ప్రారంభ ఉపన్యాసంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు జి. హరిలాల్ మాట్లాడుతూ - “సమాజ ప్రగతి ప్రశ్నించే తత్వంలోనే దాగి ఉంది. విద్యార్థి దశ నుంచే ఆలోచన, ఆందోళన, ఉద్యమాల స్ఫూర్తి పెంపొందితేనే సమాజ అభివృద్ధి సాధ్యం. ప్రపంచీకరణలో విద్య వ్యాపార సరుకుగా మారిపోతోంది. ఈ పరిస్థితుల్లో శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు సంఘటితమై పోరాడాలి” అని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం ప్రభుత్వ విద్య అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, విద్యారంగానికి నిధులను తగ్గించడం వల్ల పరిస్థితులు మరింత దిగజారుతున్నాయని ఆయన విమర్శించారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాణ్యమైన విద్య అందక ఉపాధి అవకాశాలు కరువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే సమాజంలో పెరుగుతున్న మూఢనమ్మకాలు, విష సంస్కృతి, అవినీతి వంటి సమస్యలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అవినీతి రహిత సమాజం కోసం ఉద్యమాలు చేపట్టాలని హరిలాల్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ కూడా విద్యారంగ సమస్యలపై ప్రసంగించారు. సభలో జిల్లా కార్యదర్శి జె. గణేష్, నాయకులు విజయ్, అరుణ్, రాజేశ్వరి, దీపిక, పల్లవి, జీవన్, రాజేష్, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలి మార్పుల సవాళ్లు ఎదుర్కొనేందుకు పోషకాహారం ముఖ్యం













- **కేంద్ర సమాచార శాఖ ఫోటో ఎగ్జిబిషన్, పోషణ మాసోత్సవాలను**
- **ప్రారంభించిన మంత్రి సీతక్క**
- **ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు పోషణ మాసోత్సవాలు**
- **ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులను అభినందించిన మంత్రి.**
- **3 రోజుల పాటు కొనసాగనున్న ఎగ్జిబిషన్.**

**డి డి 9 వార్త ములుగు**

మారుతున్న జీవనశైలి మార్పుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు పోషకాహారం తీసుకోవాలని, ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచించారు.

కేంద్ర సమాచార శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌కు, పోషణ మాసోత్సవాల ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథిగా విచ్చేసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులైన శ్రీధర్ సూరునేని పోషకాహార దృశ్యాలను మంత్రి సీతక్కకు వివరించారు.

పోషణమాసం పురస్కరించుకొని ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఏర్పాటు చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ బూత్, 360 డిగ్రీ సెల్ఫీ కెమెరాతో సెల్ఫీ తీసుకున్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన అంగన్వాడీ టీచర్లను కేంద్ర సమాచార శాఖ తరపున సన్మానించారు.

ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన శ్రీధర్ సూరునేని మాట్లడుతూ, దేశవ్యాప్తంగా నేటి నుంచి పోషణ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ములుగులో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోషకాహారం ఆవశ్యకత, వివిధ అనారోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి వివరించారు.

అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ.... నెలరోజుల పాటు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషకాహారం ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం, పోషణ పర్యవేక్షణపై గ్రామస్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు తూచడం, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పోషకాహారం ప్రాధాన్యత వివరించడం, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిపాల ప్రాధాన్యత, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పరిశుభ్రత పాటించడం, పోషకాహారాల ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య, వైద్య, పంచాయతీరాజ్, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శిశు, మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఆంగ్ల మాధ్యమంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లలకు అందించే పోషకాహారంలో కాలమాణ పరిస్థితులకు తగినట్లు మార్పులు చేస్తున్నామని తెలిపారు. ఉత్తమమైన ఆహారం ఆవశ్యకత గురించి తెలియజేసేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ ను అభినందించారు. అనంతరం పోషణ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. పోషకాహారంపై ఏర్పాటు స్టాల్‌స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణమాసం పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం ఉద్దేశించిన ఎగ్జిబిషన్‌కు వేదికగా ములుగు ఎంచుకోవడం సంతోషకరమన్నారు. పౌష్టికాహార ఆవశ్యకతను క్షేత్ర స్థాయిలో తెలియజేయడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. పిల్లలు, వృద్ధుల్లో ఎదురవుతున్న పోషకాహార సమస్య, పరిష్కార మార్గాలు గురించి విపులంగా తెలియజేయాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ, వెనుకబడిన ములుగు జిల్లాలో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార శాఖ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శకులు వీక్షించారు. సెల్ఫీ బూత్‌లో ఫోటోలు దిగడంతో పాటుగా 360 డిగ్రీ కెమెరాతో ఫోటోలో తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమాధికారి తుల రవి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డీపీఆర్ఓ రఫీక్, సీడీపీఓ శిరీష, వివిధ విభాగాల జిల్లా అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎరువులు వేసే యంత్రాన్ని అందించిన సీతక్క

**డిడి9వార్త/కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం:**

కంతనపల్లి గ్రామనికి చెందిన రైతుకి విత్తనాలు ఎరువులు వేసే యంత్రాన్ని మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేశారు. కలెక్టరేట్ ప్రాంగణం లో జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా వెంకటేశ్వర గ్రామీణ సమైక్య కంతనపల్లి కి ట్రాక్టర్ సహాయం తో నడిచే విత్తనాలు,ఎరువులు వేసే పరికరాన్ని సబ్సిడీ పై అందచేయడం జరిగింది. ఇందులో సబ్సిడీ 25 వేల రూపాయలు వ్యవసాయ శాఖ నుండి,నాన్ సబ్సిడీ 55 వేల రూపాయలను నీతి ఆయోగ్ నుండి మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమం లో జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ లోకల్ బాడీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, కన్నాయి గూడెం మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్, నీతి అయోగ్ రావీష్, మాజీ ఎంపీటీసీ అరుణ్ , మాజీ సర్పంచ్ కంతనపల్లి గ్రామీణ సమాఖ్య అధ్యక్షురాలు, ఉపాధ్యక్షరాలు, కంతనపల్లి రైతులు నల్లబోయిన పాప రావు పాల్గొన్నారు.



## ఘనంగా తిరుకళ్యాణ మహోత్సవం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17,(డిడి 9 వార్త):**

కూకట్పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ రోజు పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య ఆయనకు శాలువాతో సత్కారం చేశారు. అలాగే స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏఎంసి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి తదితరులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

- **త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క.**

**డి డి 9 వార్త ములుగు**

బుదవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణం లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్,

అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నుజ్జునుజ్జైన గా(బా)డీ

**చర్ల, సి కత్తిగూడెం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

చర్ల మండలం సి కత్తిగూడెం గ్రామంలో గల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చే మరొక లారీ ఢీకొట్టింది, ఈ ప్రమాదంలో వెనుక లారీ లో వున్న డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు అది గమనించిన స్థానికులు అతడిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్లు విశ్రాంతి లేకుండా రాత్రి, పగలు తేడా లేకుండా వాహనాలు నడపడం వలననే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.







## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- **అధికారులు సమన్వయం తో పనిచేయాలి**
- **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**డిడి 9 వార్త ములుగు**





గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బి, పి ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇర్రిగేషన్, ఆర్ డబ్లు ఎస్ తదితర శాఖ లలో చేపట్టిన నూతన పనులను, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో 100% టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగాలు తక్షణ కృషి చేయాలని అన్నారు.

విద్యాశాఖ అధికారుల తో సమావేశాలు నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బోధనా పరికరాలతో విద్యార్థులకి నాణ్యమైన విద్య

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
- **భద్రాద్రి జిల్లాలో డిజిటల్ విద్యకు బలమైన అడుగులు , ప్రోత్సాహం**
- **భారత్ ఎలక్ట్రానిక్స్ ద్వారా K-YAN ప్రొజెక్టర్ల అందజేత:**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

విద్యను మరింత సులభతరం చేస్తూ, ఆధునిక పద్ధతుల్లో బోధన అందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 8 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, 2 భవిత సెంటర్ల IERPలకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (BEL), హైదరాబాద్ సంస్థ CSR పథకం కింద KYAN డిజిటల్ బోధనా పరికరాలు అందజేశారు. జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా పరికరాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “డిజిటల్ విద్యా విధానంతో విద్యార్థులు సులభంగా నేర్చుకోవచ్చు. బోధనలో కొత్త పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు. CSR లో భాగంగా BEL సంస్థ ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లాకు రూ. 25 లక్షల విలువైన పరికరాలను అందజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో జిల్లాలోని సుమారు 250 పాఠశాలలకు కూడా KYAN పరికరాలు మంజూరు చేయాలని ప్రతిపాదించామని తెలిపారు.

ఈ సందర్భంగా BEL జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కలెక్టర్ చొరవతో భవిష్యత్తులో కూడా జిల్లాకు తప్పనిసరిగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజశేఖర్, BEL ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజా పాలన

- **ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ.**
- **ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు**
- **అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన అని వెల్లడి**
- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలనలో ప్రజల ఆకాంక్షలకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం *(ఐడిఓసి)*లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజుతో పాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తదితరులు స్వాగతం పలికారు. పతాకావిష్కరణ అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

**ప్రజా పాలన దినోత్సవం: చారిత్రక ప్రాధాన్యం**

ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక గర్వకారణమైన రోజు అని మంత్రి పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ రోజు గుర్తు చేస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధుల త్యాగాల ఫలితంగానే నేడు ప్రజాస్వామ్య విలువలు స్థిరపడ్డాయని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి వంటి రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.

**రైతు సంక్షేమానికి కేరాఫ్ తెలంగాణ**

ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి లభించిందని తెలిపారు. భద్రాచలం రైల్వే లైన్, కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు.

**కుల గణన: అట్టడుగు వర్గాలకు గౌరవం**

ప్రజాపాలన దినోత్సవం అనంతరం జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకల్లోనూ మంత్రి పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగవాన్ విశ్వకర్మ విశ్వశిల్పి అని, ఆయన సృష్టి వల్లనే దేవాలయాలు, ఆభరణాలు, శిల్పకళా నిర్మాణాలు సాధ్యమయ్యాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, చేతివృత్తుల వారి కృషి వల్లే సమాజం ముందుకు సాగుతుందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడానికి బీసీల కుల గణన ఒక చారిత్రక అడుగు అని మంత్రి వెల్లడించారు. ఈ కుల గణనకు అందరూ సహకరించాలని, కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి తోడ్పాటు అందించాలని కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందనతో పాటు ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి



- **రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**
- **సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ.**
- **స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన...**
- **మంత్రి సీతక్క.**

**డి డి 9 వార్త ములుగు**

మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

బుదవారం ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ల తో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబము, గ్రామము రాష్ట్రము, దేశం సౌభాగ్యంగా ఉంటుందని, నిపుణుల వైద్య బృందాలతో గ్రామాల లోకి వస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని , వైద్య పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని అధికారులను సూచించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్లో అలవాట్లలో మార్పుల వల్ల మనుషుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని దీనిని నివారించడానికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకుపోవాలని వైద్య సిబ్బందిని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లతో ప్రతి మండలంలో ఐదు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని దానితోపాటు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లలో వైద్య శిబిరాలను ఈ నెల 17వ తారీఖు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లా మొత్తం 65 క్యాంపు లతో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో గుండెపోటు, మధుమేహము, థైరాయిడ్, దీర్ఘకాలిక కిడ్నీ సంబంధిత వ్యాధులు కంటి చర్మ సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ ఉచిత వైద్య శిబిరాలకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుండి నిపుణులైన గైనకాలజిస్ట్ సైక్రియాసిస్ట్ ఈ ఎన్ టి జనరల్ మెడిసిన్ డెర్మటాలజిస్ట్ డెంటల్ వైద్య నిపుణులను పంపిస్తున్నామని వైద్య ఆరోగ్య శిబిరాలలో వైద్య పరీక్షలతో పాటు ఎవరైతే మహిళలకు శస్త్ర చికిత్సలు పడతాయో, వారిని రెఫర్ చేసి ప్రధాని ఆసుపత్రి ములుగు లో శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.












# ప్రజాస్వామ్యబద్ధంగా రేవంత్ రెడ్డి పాలన

- **ప్రియమైన సోదర, సోదరీమణులారా....**
- **ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో మంత్రి సీతక్క సందేశం**

**డి డి 9 వార్త, ములుగు**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, తెలంగాణ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, పుర ప్రముఖులకు, వివిధ శాఖల లో పనిచేస్తున్న ఉద్యోగులకు మీడియా ప్రతినిధులకు, విద్యార్థిని, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 77 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలుగు రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగంగా మారింది. రాచరిక పరిపాలన నుండి ప్రజా స్వామ్య దశలోకి పరివర్తన చెందింది.

మన స్వాతంత్ర సమరయోధులు, మేధావుల దూర దృష్టి ప్రభావవంతమైన చర్యల వల్ల భారత దేశం ఒక శక్తివంతమైన గణతంత్రంగా అవతరించింది. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ ప్రజలు భాగం పంచుకుని 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నాం.

తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛ పొందడం కోసం ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్యలతో పాటు నాటిపోరాటానికి నాయకత్వం వహించిన మహనీయులు రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందాం. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దాం. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అలాగే ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

**మహాలక్ష్మి పథకం అమలు :**

హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48గంటల్లోనే అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించింది. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ... రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఎటువంటి ఖర్చు లేకుండా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడానికి అవకాశం కల్పించాం. జిల్లాలో ఇప్పటి వరకు ఒక కోటి 40లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా, 89 కోట్ల 34 లక్షల రూపాయలు మహిళలకు ఆదా చేకూర్చడం జరిగింది.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు :**

రాష్ట్రంలో నిరుపేద సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించే వైద్య చికిత్సల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. ఆరోగ్యశ్రీ కార్యక్రమం లో గుండెకు, న్యూరాలజీ ఆర్థోపెటిక్ పీడియాట్రిషన్ ఇతర జనరల్ సర్జరీల ద్వారా 3వేల 501మందికి ఆరోగ్య సేవలు అందించడం జరిగినది. ఇందుకు గాను 9కోట్ల 25లక్షల 67వేల వరకు ఖర్చు చేశాం. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నాం.

**రూ. 500 కే వంటగ్యాస్ సిలెండర్ పంపిణీ :**

మహాలక్ష్మీ పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్. ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో ప్రారంభించాం. ఈ పథకం ద్వార జిల్లాలో ఇప్పటి వరకు 50 వేల 98 మంది లబ్ధిదారులను గుర్తించి, ఒక లక్ష 64 వేలకు పైగా సిలెండర్లు సరఫరా చేసి 4 కోట్ల 38 లక్షల 53వేల సబ్సిడి చెల్లించాం.

**కొత్త రేషన్ కార్డులు జారి:**

గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆకలి తీర్చటంతో పాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు జిల్లాలో 8 వేల 968 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. జిల్లాలో ప్రతినెల ఒక లక్ష 393 రేషన్ కార్డుదారులకు, ప్రతి నెల 5కోట్ల ఒక లక్ష రూపాయలను వెచ్చించి 1,266 టన్నుల పోషకాలతో కూడిన సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతున్నది.

**గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు**

అల్పాదాయ వర్గాలవారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, గృహాల చీకట్లను పారదోలి, విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు 41వేల761మంది లబ్ధిపొందుతున్నారు. దీనికి 19 కోట్ల 16 లక్షల 46 వేల రూపాయల సబ్సిడి చెల్లించాం.

**ఇందిరమ్మ ఇళ్ళు :**

పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

**విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగు పరచడానికి "తెలంగాణ విద్యా కమిషన్"ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడిలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ లో పని చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశాం. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నాం.

**మహిళా శక్తి :**

మహిళలను వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. శ్రీనిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం ద్వారా మహిళలకు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళలకు ఆసక్తి ఉన్న రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించి బ్రాండింగ్ మార్కెటింగ్ లో మెలకువలు పెంపొందించే సౌకర్యాలు కల్పిస్తున్నాం. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పౌల్ట్రీ, డైరీ, మీసేవ తదితర వ్యాపారాల ఏర్పాటుకు మహిళలను ప్రోత్సహించడంతోపాటు కొన్నివ్యాపారాలను గ్రౌండింగ్ చేయడం జరిగింది.

**పర్యాటక అభివృద్ధి :**

రామప్ప రీజియన్ సస్టినబుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటులో భాగంగా 37 కోట్ల 10 లక్షలతో ఇంచెర్ల గ్రామంలో టూరిస్ట్ ఎత్నిక్ విలేజ్ పనులు, రామప్ప ఐలాండ్ వద్ద 13 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను, ప్రసాద్ స్కీమ్ లో భాగంగా 61 కోట్ల తో యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పర్యాటక ప్రాంతం పాలంపేట గ్రామంలో ఇంటర్ప్రిటేషన్ సెంటర్, ఫుడ్ కోర్టులు, సావనీర్ షాప్, ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టడం జరుగుతుంది.

**ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం :**

జిల్లా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు, రైతులు ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభం పొందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 12 ఎకరాల్లో ఆయిల్ ఫ్యాక్టరీ కోసం కేఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కి అనుమతి ఇచ్చి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది.

**భారీ వర్షా లు - సన్నద్ధత :**

ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో వచ్చిన భారీ వర్షాలకు చెరువులు పూర్తి స్థాయిలో నిండుకుని మత్తడి పోసాయి, జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలతో వరద గండం నుండి బయట పడడం జరిగినది. జిల్లాలో భారీ వర్షాల వల్ల పాక్షికంగా దెబ్బ తిన్న 39 కచ్చా ఇండ్ల యజమానులకు ఆర్థిక సహాయంగా ఒక లక్ష 45 వేలకు పైగా రూపాయలను ఖాతాలలో జమ చేయడం జరిగినది. జిల్లాలో మంగపేట, ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం లలో 17 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 367 కుటుంబాలకు, 1077 మందికి తాత్కాలిక వసతులు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సేవలను అభినందిస్తున్నాను.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం. పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరని ఆరోగ్య సమాజం రూపుదిద్దు కుంటుంది. ప్రజలు ఆరోగ్య జీవితాన్ని గడిపేందుకు ప్రతి ఇల్లు పరిశు భ్రతతో, మొక్కలతో నందనవనం కావాలి. ప్రతి కుటుంబం తు.చ. తప్పక ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని కోరుతున్నాను. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, జిల్లాలో ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు తమ పూర్తి సహకారం అందిస్తున్న వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ శాసనమండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, వివిధ సంస్థల గౌరవ చైర్మన్లు. డైరెక్టర్లు, సభ్యులు, స్థానిక గౌరవ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల, బాలికలకు నా ఆశీస్సులు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా మీ అందరికి మరో సారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను...

**మీ...**
**శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ**










# తెలంగాణ విమోచన దినోత్సవం

**చర్ల, సెప్టెంబర్ 17(డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం చర్ల నందు మండల అధ్యక్షుడు నూప రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ లో నిజాం ప్రభుత్వ పాలన, రజాకార్ల నిరంకుశ పరిపాలన, ప్రజల పట్ల వాళ్ళు చేసిన ఆగడాలను వివరించారు. తరువాత భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్. బాబా ఫహీం. జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు. ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మరాజు. మండల కార్యదర్శులు ముత్తారపు శ్రీనివాసచారి, బంధా మధు. చింతురి విశ్వనాథ్. గార రాంబాబు. కుప్పా మాధవరావు. మల్లెల ప్రశాంత్ .వినయ్, రాంబాబు రూంజా సుమన్ లు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో ఉప్పొంగిన వాగులు

- **చిక్కుకున్న 20 మహిళా కూలీలను జెసిబితో రక్షించిన స్థానికులు**

**వెంకటాపురం నూగూరు, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వెంకటాపురం గ్రామ పరిసర ప్రాంతంలో మిర్చి పనుల కోసం వెళ్లిన 20 మంది మహిళా కూలీలు వరద ఉధృతికి చిక్కుకుపోయి ప్రాణాలపై ముప్పు మోపుకున్న ఘటన చోటుచేసుకుంది. ప్రతిరోజు లాగానే ఉదయం మిర్చి పనులకు వెళ్లిన మహిళా కూలీలు, సాయంత్రం తిరిగి ఇళ్లకు చేరుకునే సమయానికి వాగులో ఆకస్మికంగా నీరు పెరగడంతో దాటే పరిస్థితి లేక అవతలే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే స్పందించి జెసిబి సహాయంతో మహిళా కూలీలను ఒక్కొక్కరిని వాగు దాటించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎటువంటి అనర్థం జరుగకుండా 20 మంది కూలీలు క్షేమంగా బయటపడటంతో మహిళలు ఊపిరి పీల్చుకున్నారు. తమ ప్రాణాలను రక్షించిన స్థానికులకు మహిళా కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై వాగులు ఉద్ధృతంగా ఉన్న సందర్భాల్లో కూలి పనులకు వెళ్లవద్దని ప్రజలను అధికారులు హెచ్చరిస్తున్నారు.



## భద్రాచలంలో ఐటిడిఏ ప్రాంగణంలో లాన్ టెన్నిస్ కోర్టు ప్రారంభం

- **క్రీడలతో ఆరోగ్యం, మనసుకు ఉత్తేజం : ప్రాజెక్టు అధికారి రాహుల్**

**భద్రాచలం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

పగలంతా కార్యాలయ పనుల్లో నిమగ్నమై అలసిపోయే ఉద్యోగులకు ఆటవిడుపుగా క్రీడలు ఎంతో ఉపయుక్తమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని నివాస గృహాల సముదాయంలో నిర్మించిన కొత్త లాన్ టెన్నిస్ కోర్టును ప్రారంభించి ఆటలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు టెన్నిస్ ఆడితే శారీరక కదలికలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఒక గంట పాటు టెన్నిస్ ఆడితే శరీరంలోని అన్ని అవయవాలు చురుకుగా పనిచేసి రక్త ప్రసరణ సక్రమంగా జరిగి ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఆయన వివరించారు. గ్రౌండ్‌ను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్న రాహుల్, ఎటువంటి చెత్తాచెదారాన్ని పడవేయకూడదని, నివాస గృహాలలో ఉంటున్న వారు కూడా పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, జి.సి.డీ.ఓ. అలివేలు మంగతాయారు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఏ.ఎస్.ఓ. నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, పీడీలు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, ఈశ్వర్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- **ప్రజాస్వామ్యానికి పునాది ప్రజా పాలన : ప్రాజెక్టు అధికారి రాహుల్**

**భద్రాచలం, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

హైదరాబాద్ సంస్థానం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల కొంతభాగంతో కలసి ఉండేదని, 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ సంస్థానం విలీనం కాలేదని, ఆ విలీనానికి అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేయడంతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో ఐక్యమైందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించిన అనంతరం ప్రసంగించారు. ప్రజా పాలన అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలు, సమస్యలకు పరిష్కారం చూపి సమాజాన్ని సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించడం దాని ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన 77 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని, 78వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. గిరిజన సంక్షేమం కోసం ఐటిడిఏలు ఏర్పాటయ్యాయని గుర్తు చేసిన రాహుల్, కొండ కోనల్లో నివసించే ఆదివాసీ కుటుంబాలు, విద్యార్థులు, పివిటిజి గిరిజనులు, రైతులు, మత్స్యకారులు, యువత తదితరులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యూనిట్ అధికారులు సమర్థంగా అందించాలని సూచించారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, వ్యవసాయ సదుపాయాలు, వృత్తి శిక్షణలు, సబ్సిడీ రుణాలు, పోడు భూములకు పట్టాలు, రైతు బంధు ప్రయోజనాలు, సౌర విద్యుత్ కనెక్షన్లు వంటి ప్రయోజనాలు అర్హులందరికీ చేరేలా శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న యూనిట్ అధికారులు, ఐటిడిఏ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఎస్.ఓ. భాస్కరన్, డి.ఈ. హరీష్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏటిడివో అశోక్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, విభాగాల పర్యవేక్షకులు, ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు





# పరామర్శ

**డి డి9 వార్త కన్నాయిగూడెం/ ఏటూర్ నాగారం:**

బుధవారం రోజునా మంత్రి సీతక్క చొరవతో ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్కన్నా ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు (కోడలు ) సునార్కని అనూష కడుపు నొప్పితో బాధపడుతుండగా వరంగల్ యం జి యం హాస్పిటల్ లో చేరగా వైద్యులు ప్రాణప్రయాస్థితిలో ఉంది వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రయివేట్ ఆసుపత్రికి తరలించాలి అనడంతో కుటుంబ సభ్యులు బాధా పడుతుంటే విషయం తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు మంత్రి సీతక్క కి సమాచారం ఇవ్వడంతో వెంటనే సీతక్క యం జి యం హాస్పిటల్ సూపర్టెంట్ కు కాల్ చేసి మెరుగైన వైద్యం సాధ్యమైన సేవలు అందించాలని కోరడం తో వెంటనే హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి అనూష ట్రీట్మెంట్ సహకార వైద్యం అందించి అనూష ప్రాణాలు నిలకడగా నిలపడ్డాయి అనూష కుటుంబ సభ్యులు మంత్రి సీతక్క సేవలకు మంచి మనుసుకు ధన్యవాదములు తెలియజేసారు ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల బుట్టాయి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్ పాల్గొన్నారు.

# వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- **ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**వెంకటాపురం (నూగురు), సెప్టెంబర్ 17 (డిడి 9 న్యూస్):**

వెంకటాపురం, వాజేడు మండలాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా వెంకటాపురం మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ వేణుగోపాల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. అలాగే, వెంకటాపురం మేజర్ పంచాయతీలో కార్యదర్శి ప్రవీణ్, వి.ఆర్.కె.పురం పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌తో పాటు అన్ని పంచాయతీల కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి, దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వాజేడు మండలంలో ₹50 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- **ఎంపీ బలరాం నాయక్ కృషితో నిధుల మంజూరు**
- **కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ**
- **వాజేడు మండలంలో ₹50 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన"**

**వాజేడు,సెప్టెంబర్ 17,(డిడి9 వార్త ):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని చింతూరు పంచాయతీ పరిధిలోని గెర్రెగూడెం-చింతూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఆ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ పాల్గొని కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులు ప్రారంభించారు. కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేక కృషితో ₹50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు "ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ప్రత్యేక దృష్టితో వాజేడు మండలానికి నిధులు మంజూరు చేయించడం అభినందనీయమని ఈ అభివృద్ధి కార్యక్రమాల కోసం మండల కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు భవిష్యత్తులో వాజేడు మండలానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాం" అని ఈ సందర్భంగా తెలిపారు





# నోరు అదుపులో పెట్టుకో నాగేందర్

- **రవి యాదవ్ మాస్ వార్నింగ్**

**సెరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (DD9 వార్త):**

సెరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మన బస్తీ బాట కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌పై మాజీ గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు మస్జిద్‌బండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బస్తీలలో తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు వంటి ప్రజా సమస్యలను ఎత్తిచూపితే.. నాగేందర్ వ్యక్తిగత దూషణలకు దిగారని రవి యాదవ్ ఆరోపించారు. "2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నిన్ను గెలిపించింది బీఆర్ఎస్ సైనికులే. గెలిచిన వెంటనే పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించి, ప్రజల సమస్యల నుంచి తప్పించుకోవడం అన్యాయం. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న నన్ను, మా నాయకులను కొత్త బిచ్చగాళ్లు అంటూ దూషించడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. అదే సమయంలో, పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్‌లో నీరు చేరి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిన సందర్భంలో తానే స్వయంగా ఐదు సార్లు తన సొంత ఖర్చుతో నీరు తొలగింపజేశానని గుర్తు చేశారు. ఇటీవల వర్షాల కారణంగా మళ్లీ నీరు చేరి ప్రాణనష్టం సంభవించినప్పటికీ సమస్యపై ప్రశ్నిస్తే, నాగేందర్ వ్యక్తిగత స్థాయిలో దూషణలకు దిగారని తీవ్రంగా విమర్శించారు. "ప్రజల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, పవన్, స్వామి, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, ప్రవీణ్ యాదవ్, శంకర్, మున్నా, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో ఏసీబీ వలలో తల్లాడ తహసీల్దార్, ఆర్ఐ, ధరణి ఆపరేటర్

**ఖమ్మం సెప్టెంబర్ 17 డిడి 9 వార్త**

ఖమ్మం జిల్లాలో అవినీతి మూలాలు మరోసారి బహిర్గతమయ్యాయి. రైతు భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం తీసుకుంటూ ముగ్గురు అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. వివరాల ప్రకారం, తల్లాడ మండలానికి చెందిన ఓ రైతు 10 కుంటల భూమి రిజిస్ట్రేషన్ పనుల కోసం తహసీల్దార్ వంకాయల సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాలోతు భాస్కర్, ధరణి ఆపరేటర్ రాథోడ్లకు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఉచ్చుపన్నారు. రూ.10 వేల లంచం స్వీకరిస్తున్న వేళ ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్‌నేతృత్వంలోని బృందం దాడి చేసి ముగ్గురినీ పట్టుకుంది. లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులపై ఏసీబీ కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ ఘటనతో ఖమ్మం జిల్లాలో కలకలం రేగింది.

# చర్ల సరిహద్దులో మావోయిస్టుల దాడి

- **గ్రామస్థుడి హత్య**

**చర్ల, సెప్టెంబర్ 17 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల సరిహద్దులో మావోయిస్టులు మళ్లీ రెచ్చిపోయారు. పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లా నీలావాయ గ్రామానికి చెందిన బండి కొర్రం అనే గ్రామస్థుడిని ఇన్‌ఫార్మర్ అంటూ మావోయిస్టులు బుధవారం ఉదయం దారుణంగా హత్య చేశారు.

ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన, వాతావరణం విషాదకరంగా మారింది. మృతుడి కుటుంబ సభ్యులు అరణ్యరోధనతో విలపించారు. గమనార్హమేమిటంటే, నాలుగు సంవత్సరాల క్రితం బండి కొర్రం కుమారుడు హరేంద్ర కొర్రం కూడా మావోయిస్టుల చేతిలోనే హత్యకు గురయ్యాడు.

అరన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

